بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 01.03.2024 (Telugu)**

# ఉహద్ యుద్ధంలో హజ్రత్ హంజ (రజి) అమరత్వం మరియు అన్సార్ మహిళల శోకం హజ్రత్ ముసఅబ్ బిన్ ఉమైర్ (రజి) అమరత్వంపై మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ, మహిళా అనుచరుల ఆదర్శవంతమైన త్యాగాలు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 01.03. 2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఉహద్ యుద్ధ పరిస్థితులను హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు వివరించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్షతగాత్రులను, అమరులను ఒక చోట సమకూర్చారు. క్షతగాత్రులకు చికిత్స పట్టీలు వేయగా అమరులను సమాధి చేయుటకు ఏర్పాట్లు చేశారు. అవిశ్వాసులు కొందరు అనుచరులను హత్య చేయడమే కాక వారి ముక్కు, చెవులను కూడ కోసివేశారని అప్పుడు తెలిసినది. దీనిని చూసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా దుఃఖం కలిగినది. ఆయా అమరులలో వారి చిన్నాన హజ్రత్ హంజ (రజి) కూడ ఉండిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అవిశ్వాసులు స్వయంగా తమ ఆచరణతో మేము అధర్మమని భావించే చర్యను తమ కొరకు ధర్మబద్ధం చేసుకున్నారు. అప్పుడు దైవవాణి ఇట్లు అందినది. అవిశ్వాసులు ఎలా చేస్తారో వారిని చేయనివ్వండి. కాని కరుణ, న్యాయంను మీరు ఎల్లప్పుడు పాటించండి.

హజ్రత్ హంజ (రజి) సమాధి చేయబడిన విషయమిట్లు ప్రస్తావించబడెను. వారిని ఒకే కఫన్ (వస్త్రం)లో సమాధి చేయబడెను. వారి తలను కప్పగా పాదాలు బయటికి కనినించేవి. పాదాలపై కప్పినచో తల బయటికి కనిపించేది. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. తలపై వస్త్రం కప్పి పాదాలపై గడ్డి వేయండి.

మృతి చెందిన పురుషులపై గట్టిగా రోధిస్తు వ్యక్తపరిచే శోకంను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో చాక చక్యంగా నిలువరించారు. ఒక కథనంలో ఇట్లు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ నుండి తిరిగి వచ్చిన తర్వాత అన్సార్ మహిళలు అమరులైన తమ భర్తలపై రోధిస్తున్నారని వారి స.అ.స.కు తెలిసినది. హంజ (రజి) పట్ల ఎవరు శోకించేవారు లేరా? అని వారు స.అ.స. ప్రశ్నించిరి. ఈ విషయం అన్సార్ మహిళలకు తెలిసినప్పుడు వారు హజ్రత్ హంజ (రజి) అమరత్వంపై రోధించుటకు గుమికూడిరి. అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రలోకి జారుకున్నారు. ఎందుకనగా నా అభిప్రాయం మేరకు వారు స.అ.స. కొంత దూరంలో అనగా మస్జిద్‌లోనే ఉండిరి. నిద్ర లేచినప్పుడు మహిళలు

యథాతథంగా రోధిస్తుండిరి. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేడు వీరు హంజ (రజి) పేరున ఏడుస్తూనే ఉంటారా? ఇక నిలిపివేయరా? తిరిగి వెళ్లిపోండని వారికి చెప్పండి. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికిట్లు ఆదేశమిచ్చిరి. తమ తమ గృహాలకు వెళ్లిపోండి! నేటి తర్వాత ఎవరైనా మృతి చెందినను గట్టిగా ఇట్లు శోకం తెలుపుతు రోధించకండి! ఇలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో వివేకంతో అన్సార్ మహిళల మనోభావాలను అదుపు చేశారు. తమ భర్తలు, సోదరులు మృతి చెందినందున శోకం తెలుపకుండా నివారించక హజ్రత్ హంజ (రజి) పేరును ప్రస్తావించిరి. హంజ (రజి) పట్ల రోధించేవారెవరు లేరా? హజ్రత్ హంజ (రజి) మృతి చెందడం, వారి భౌతికకాయాన్ని అవమానించినందున వారి స.అ.స.కు చాలా బాధ కలిగెను. కాని అన్సార్ స్త్రీలు శోకం, ఏడ్పును ముగించకపోవడం వలన అప్పటికి కొనసాగుతున్న ఆచారంను అంతం చేయుటకు తమ స్వంత ఆదర్శంను చూపించి, సహనం పాటించాలని వారికి సూచించిరి. ఈ ఆదేశం ఎంతో ప్రభావితంగా ఉండెను. హజ్రత్ హంజ (రజి) మృతి పట్ల వారి స.అ.స.కు చివరి వరకు చాలా దుఃఖం ఉండెను. సదా ఈ విషయంను ప్రస్తావించేవారు.

హజ్రత్ ముసఅబ్ (రజి) సమాధి చేయబడిన ప్రస్తావన ఇట్లు గలదు. హజ్రత్ ముసఅబ్ బిన్ ఉమైర్ (రజి) పార్థివ దేహం వద్దకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకున్నప్పుడు వారి (రజి) పార్థివ దేహం ముఖం క్రిందికి ఉండెను. వారిని చూసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తి పఠించిరి. “ఈ విశ్వాసులలో నుండి కొందరు అల్లాహ్‌తో చేసిన వాగ్దానమునకు సత్య రూప మిచ్చిరి. కొందరు తమ అభిప్రాయమును పూర్తి చేసికొనిరి. (యుద్ధము చేయుచు హతమార్చబడిరి). వారిలో నుండి కొందరు ఇప్పటికి వేచి వున్నారు. తమ సంకల్పములో ఎట్టి మార్పు వారు రానివ్వ లేదు.” ఈ సూక్తి చదివిన తర్వాత వారు స.అ.స. ఇట్లనిరి. మీరు ప్రళయ దినమున కూడ అల్లాహ్ తఆలా సమక్షంలో అమరులని దైవ ప్రవక్త సాక్ష్యమిస్తున్నాడు. అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు సూచించిరి. వీరిని దర్శించండి! వీరికి సలాం పంపండి. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణంగా! తెలుపుతున్నాను. వీరికి ఎవరు సలాం పంపిన వారికి ప్రళయ దినంన వారు సలాంకు సమాధానం తెలుపుదురు.

ఉహద్ రోజున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమరులను సమాధి చేసిన తర్వాత అందరిని ఒక చోట చేర్చి ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! సర్వ ప్రశంసలకు నీవే అర్హుడవు. ఓ అల్లాహ్! ఏ వస్తువును నువ్వు విస్తరించెదవో దానిని కుదించేవారెవరు లేరు. దేనిని నువ్వు కుదిస్తావో దానిని విస్తరించేవారెవరు లేరు. ఎవరిని నువ్వు దుర్మార్గానికి గురి చేస్తావో అతనికి సన్మార్గమిచ్చేవారెవరు లేరు. ఎవరికి నువ్వు సన్మార్గం ప్రసాదిస్తావో అతన్ని దుర్మార్గానికి గురి చేసేవారెవరు లేరు. ఏ వస్తువును నువ్వు ఆపుకుంటావో దానిని ప్రసాదించేవారెవరు లేరు. నువ్వు ప్రసాదించిన వస్తువును ఎవరు ఆపుకోలేరు. దేనిని నువ్వు దూరం చేస్తావో దానిని దగ్గరికి చేసేవారెవరు లేరు. దేనిని నువ్వు దగ్గరికి చేస్తావో దానిని దూరం చేసేవావరె లేరు. ఓ అల్లాహ్! ముస్లింలమైన (విధేయులైన) స్థితిలో మాకు మరణం ప్రసాదించుము. ముస్లింలమైన స్థితిలో మమ్ములను మరల బ్రతికించుము. మేము అవమానానికి గురి కాకుండా మోసాలలో

పడిపోకుండా పుణ్యాత్ములతో మమ్ములను కలిపివేయుము. ఓ అల్లాహ్! ఓ నిజమైన ఆరాధ్యదైవమా! నీ ప్రవక్తను నిరాకరిస్తున్న, నీ మార్గం నుండి నివారిస్తున్న అవిశ్వాసులను అంతం చేయుము, వారికి తమ శిక్ష విధించుము. ఓ అల్లాహ్! గ్రంథం గల అవిశ్వాసులను నాశనం చేయుము! ఆమీన్.

ఉహద్ యుద్ధంలో పురుషులతో కలిసి స్త్రీలు కూడ ప్రత్యేక సేవలందించారు. యుద్ధంలో హజ్రత్ ఉమ్మె సల్మా (రజి) పాల్గొన్న ప్రస్తావన లభిస్తుంది. ఇంకా కథకుడు ఇట్లు తెలిపెను. ఉహద్ రోజున నేను ఆయిషా రజియల్లాహు అన్హా మరియు ఉమ్మె సులైమ్ (రజి) ను చర్మపు సంచులలో నీటిని నింపుకొని తెచ్చి అనుచరుల దాహం తీర్చుతున్నట్లు చూశాను. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) తల్లి ఉమ్మె సులైత్ (రజి) మరియు హజ్రత్ ఉమ్మె అత్య (రజి) గురించి కూడ ప్రస్తావన లభిస్తుంది. ఇలాగే మరికొందరు ముస్లిం స్త్రీలు బర్ఛీ, ఖడ్గం పట్టుకొని అవిశ్వాసులతో నేరుగా యుద్ధం చేశారు. వారిలో హజ్రత్ ఉమ్మె అమ్మారహ్ (రజి) అందరికంటే ముందు వరుసలో ఉండిరి. ఇంకా హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వచ్చి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గాయాలను కడిగిన ప్రస్తావన లభిస్తుంది. మరో కథనంలో ఇట్లు ప్రస్తావన గలదు. హజ్రత్ ఆయిషా (రజి) ఉహద్ యుద్ధం గురించి తెలుసుకొనుటకు ఇతర మహిళలతో కలిసి ఇంటి నుండి బయలు దేరిరి. మార్గమధ్యలో వారు హింద్ బిన్తె అమర్ (రజి) తో భేటి అయిరి. ఈ హింద్ వాస్తవానికి అబ్దుల్లాహ్ బిన్ అమర్ (రజి) సోదరి. వారు ఒంటెను తీసకొని వస్తుండిరి. ఆ ఒంటెపై హజ్రత్ హింద్ (రజి) భర్త, కుమారుని, సోదరుని శవాలుండెను. ఆమెను హజ్రత్ ఆయిషా (రజి) రణరంగ పరిస్థితి గురించి ప్రశ్నించిరి. హజ్రత్ హింద్ (రజి) ఇట్లు బదులిచ్చిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా ఉన్నారు. వారు స.అ.స. క్షేమంగా ఉన్నందున ప్రతి కష్టం సులభమే. తమ సమీప బంధవులైన భర్త, కుమారుడు, సోదరుని శవాలను తీసుకొని వస్తుండి. కాని ప్రశ్నించినప్పుడు ఇట్లు సమాధానమిచ్చారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా ఉన్నందున అంతా మంచే జరుగును, ఇప్పుడు వీరిని నేను ఎలాగైనా సమాధి చేస్తాను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా ఉన్నందున చింతించాల్సిన అవసరం లేదు.

హజ్రత్ ఉమ్మె అమ్మారహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఉహద్ యుద్ధంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట అతి కొద్ది మంది అనుచరులు మాత్రమే మిగిలిపోయిరి. కావున నేను పరుగెత్తు కొంటూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొంటిని ఖడ్గంతో వారి స.అ.స. వద్దకు రాకుండా అవిశ్వాసులను నిలువరిస్తుంటిని. అదే సమయంలో విల్లుతో బాణాలు కూడ విసురుతుంటిని. తుదకు నేను స్వయంగా గాయాలపాలైతిని. హజ్రత్ ఉమ్మె ఐమన్ క్షతగాత్రులకు మంచి నీళ్లు తాగిస్తుండిరి. ఒక అన్యారాధకుడు వారిపై ఒక బాణం విసిరెను. అది ఆమె యద క్రింది భాగాన తాకగా ఆ అవిశ్వాసుదు నవ్వుతుండెను. అప్పుడు హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి)కు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బాణమిచ్చిరి. దాని మొన విరిగి ఉండెను. వారు (రజి) ఆ బాణం విసిరిరి. ఆ బాణం ఆ అవిశ్వాసునికి తగిలెను. అతడు వెనక్కి పడిపోయెను. తద్వారా అతడి బట్టలు ఊడిపోయెను. ఫలితంగా వారు స.అ.స. హాస్యంచిరి. అల్లాహ్ తఆలా ఈ ఉపకారంపై మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నవ్వుకొనిరి. మొన విరిగి ఉన్న బాణంతోనే అల్లాహ్ తఆలా అవిశ్వాసున్ని హతమార్చెను.

ఆ బాణం ఒక కర్ర మాదిరిగా ఉండెను.

ఒక రచయిత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధైర్య సాహసాలను ప్రస్తావిస్తు ఇట్లు వ్రాసెను. ఖాలిద్ బిన్ వలీద్ నాయకత్వంలో ఖురైష్ రోహణులు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) మరియు వారి సహచరులను హత్య చేస్తూ ఇస్లామీయ సైన్యం వెనుక నుండి దూసుకొచ్చిరి. పరీక్షతో కూడిన ఆ ఘడియలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప మేధా శక్తి, నిరుపమాణ సాహసం స్పష్టమయ్యెను. ఎందుకనగా వారు స.అ.స. తమ ప్రాణంను ప్రమాదంలో పడేస్తు గౌరవనీయ అనుచరుల ప్రాణాలను రక్షించుటకు తీర్మానించిరి. కావున ఎంతో గట్టిగా అనుచరులను పిలిచిరి. ఓ అల్లాహ్ దాసులారా! ఇటు రండి! వారి స.అ.స. పిలుపు మైదానమంతా మార్మోగెను. గౌరవ అనుచరులు కూడ పరిస్థితుల సున్నితత్వం తెలుసుకొనిరి. వారు చాలా దూరంలో ఉండిరి. కావున వారి కంటే ముందే ఖురైష్ రోహణుల ఒక బృందం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేసెను. మిగతా రోహణులు వేగంగా ముస్లింను చుట్టుముట్టసాగిరి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గాయాలపాలైనను పూర్తి తెలివి తేటలతో అనుచరులకు మార్గదర్శనం చేయుట వారి ధైర్య, సాహసాలకు నిదర్శమని ప్రస్తావన లభిస్తుంది. అత్బ బిన్ వఖ్ఖాస్ ఒక రాయిని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై గట్టిగా విసిరెను. అది వారి ముఖానికి తగిలెను. కావున వారి ముందటి రెండు దంతాల మరియు మెత్తగా ఉన్న దంతం మధ్యలో ఉన్న దంతం విరిగి పోయెను. అప్పుడే క్రింది పెదవి పగిలిపోయెను. అత్బ బిన్ వఖ్ఖాస్‌కు విర్ధుధంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఒక సంవత్సరం గడవక ముందే అవిశ్వాస స్థితిలోనే ఇతనికి మరణమివ్వుము. వారి ఈ దుఆను అల్లాహ్ తఆలా ఆమోదించెను. అతణ్ణి అదే రోజు హాతిబ్ బిన్ అబీ బల్తఅ హత మార్చెను.

ఖుత్బా రెండవ భాగంలో హుజూరె అన్వర్ (1) గౌ॥ ఘస్సాన్ ఖాలిద్ అన్నఖీబ్ గారు ఆఫ్ అమెరికా (2) గౌరవనీయ నౌషాబ ముబారక్ భార్య గౌ॥ జలీస్ అహ్మద్ మురబ్బి సిల్సిల ఆర్కై అల్ హకమ్ (3) గౌ॥ రజ్య సుల్తానా గారు భార్య కీ॥శే॥ గౌ॥ అబ్దుల్ హమీద్ ఖాన్ గారు రబ్వా (4) గౌ॥ బుష్రా బేగం గారు భార్య గౌ॥ డాక్టర్ ముహమ్మద్ సలీమ్ గారు ఆఫ్ లాహోర్ (5) గౌ॥ రషీద్ అహ్మద్ చౌధ్రి గారు ఆఫ్ నార్వే గారల మృతి వార్త తెలిపి, వారి సద్గుణాలను ప్రస్తావించి వారి అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِی الْقُرْبٰی وَيَنْهٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*